

క్లుప్తంగా

శివనాగిరెడ్డికి ప్రతిభా పురస్కారం




తెనాలి: వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరుస్తున్న ప్రముఖులకు హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం బుధవారం 2021 సంవత్సరానికి ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేసింది. ఇందులో భాగంగా తెనాలికి చెందిన ప్రముఖ స్తపతి డాక్టర్ ఈమని శివనాగిరెడ్డికి, శిల్పకళారంగంలో ప్రతిభా పురస్కారం బహూకరించింది. శిల్పకళలో శిక్షణ పొంది అనేక ప్రాచీన ఆలయాల పునరుద్ధరణ, కొత్త ఆలయాల నిర్మాణంలో గత 45 ఏళ్లుగా చేస్తున్న కృషికి ఈ గుర్తింపును అందజేశారు. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెళ్ల కిషన్‌రావు అధ్యక్షత వహించిన సభలో ఎస్వీ యూనివర్సిటీ మాజీ కులపతి, ప్రసిద్ధ సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్ చేతులమీదుగా శివనాగిరెడ్డికి పురస్కారం ప్రదానం చేశారు.

దరఖాస్తుల పరిశీలన



తెనాలిరూరల్: సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ప్రవేశాలకు వచ్చిన దరఖాస్తులను మున్సిపల్ చైర్‌పర్సన్ ఖలీదా నసీమ్ పరిశీలించారు. తెనాలిలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాలు 1, 2, బాలుర వసతి గృహానికి కొత్తగా 67 దరఖాస్తులు వచ్చాయి. వసతి గృహ నూతన ప్రవేశ సలహా సంఘ సమావేశం బుధవారం జరిగింది. ఈ నేపథ్యంలో దరఖాస్తులను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్ వాటిని ఆమోదించారు. ఏఎస్‌డబ్ల్యూవో జి. శైలజ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు కె. రజని, పి. ప్రమోదిని, హేమలత, ఎస్. శ్రీనివాసరావు, ఎన్. సుజాత ఉన్నారు.

కరకట్ట రోడ్డు మరమ్మతులు చేయిస్తాం..



తాడేపల్లిరూరల్: రేపల్లె– విజయవాడ కనకదుర్గ వారధి మధ్య పెదకొండూరు గొడవర్రు మధ్య కరకట్ట రోడ్డును రలోనే నిర్మిస్తామని దుగ్గిరాల జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి అరుణ అన్నారు. కరకట్ట రోడ్డును బుధవారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ రెండు గ్రామాల మధ్య కరకట్ట రోడ్డు గోతులు పడింది వాస్తవమేనని, గతంలో రేపల్లె కరకట్ట రహదారిని బీటీ రోడ్ నిర్మించగా, ఈ రెండు గ్రామాల మధ్య నిర్మాణం ఆగిపోయిందని, గతంలో గోతులు పడిన సమయంలో ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) చొరవతో ఆ గోతులు పూడ్చినట్లు వివరించారు. ఎమ్మెల్యే ఆర్కే దృష్టికి తీసుకువెళ్లి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయిస్తామని చెప్పారు. ఆమె వెంట బుధవారం మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ బాజీ, ఎంపీటీసీ సభ్యుడు కొండూరు సుమన్, నాయకులు శేషయ్య, పెండ్యాల సంసోనమ్మ, కిషోర్ కుమార్, రుబేన్ ఉన్నారు.

పేరికలపూడిలో డాక్టర్ వైఎస్సార్ పొలంబడి



తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండల పరిధిలోని పేరికలపూడి, గొడవర్రు గ్రామాల్లో డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి శిరీష మాట్లాడుతూ ప్రస్తుతం వరి పైరు 30–40 రోజుల మధ్య ఉందని వరి పంటకు ఎటువంటి చీడపీడలు లేవని అన్నారు. రైతులు వేప సంబంధిత మందులను స్ప్రే చేయడం ద్వారా ఆకుముడత, కాండం తొలిచే పురుగులను నివారించవచ్చని వివరించారు. కార్యక్రమంలో ఏఈఓ ఎ.రమేష్‌బాబు, గ్రామ వ్యవసాయ అధికారులు పవన్, వంశీ పాల్గొన్నారు.

ప్రజాసమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయం

- పట్టణ 27వ వార్డులో ఒకరోజు పర్యటనలో ఎమ్మెల్యే శివకుమార్
- 'గడప గడపకు'లో ప్రజల్నుంచి వచ్చిన వినతులపై సమీక్ష



సచివాలయ సిబ్బందితో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: గడప గడపకు మన ప్రభుత్వం పర్యటనలో ప్రజల్నుంచి వచ్చిన వినతులపై సమీక్షలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పట్టణ చెంచుపేటలోని 27వ వార్డు సచివాలయాన్ని సందర్శించారు. మున్సిపల్ మేనేజరు అప్పలరాజు, వార్డులో వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి, వ్యవసాయ మార్కెట్‌యార్డు డైరెక్టర్ రావి ప్రశాంతి, ఇంజినీరింగ్ అధికారులతో సహా ఎమ్మెల్యే శివకుమార్, ఆ వార్డు సచివాలయంలో సిబ్బందితో సమావేశమయ్యారు. సచివాలయం పరిధిలో తాను ఇల్లిల్లు సందర్శించినపుడు ప్రజల్నుంచి వచ్చిన వినతులు మొత్తం 23 కాగా, 08 వినతులను పరిష్కరించినట్టు చెప్పారు. 15 అభ్యర్థనలు పెండింగులో ఉన్నట్టు వివరించారు. అభ్యర్థనవారీగా పెండింగులో ఉండటానికి గల కారణాలను ఎమ్మెల్యే ఆరా తీశారు. సాంకేతిక కారణాల అడ్డంకి ఉంటే పరిశీలించి, అర్హులైతే లబ్ధిని చేకూర్చాలని సూచించారు. పరిష్కారమైన ఎనిమిది సమస్యల్లో ముగ్గురికి స్వయంగా ఎమ్మెల్యే ఫోను చేశారు. వార్డు సచివాయానికి కేటాయించిన రూ.20 లక్షలతో చేపట్టిన పనుల ప్రగతిని సమీక్షించారు. సచివాలయ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వార్డు వలంటీర్లతో సమావేశమైన ఎమ్మెల్యే శివకుమార్, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. వార్డులో సంక్షేమం అమలు, సామాజిక సమస్యలను ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు అంతా వార్డులో శానిటేషను సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళా వలంటీర్లు ఎమ్మెల్యే శివకుమార్‌కు రాఖీలు కట్టారు. అంతకు ముందు పార్టీ ఇన్‌ఛార్జి రావి ప్రశాంతి–రాంబాబు నివాసంలో ఆ కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. వార్డు అభివృద్ధిపై వారి మనోగతాన్ని తెలుసుకున్నారు. అవసరమైన సూచనలు చేశారు. తర్వాత వైఎస్సార్ సీపీ ముఖ్య కార్యకర్తలు, వలంటీర్లు, బూత్ ఏజెంట్లు, గృహసారథులతో సమావేశమయ్యారు. పార్టీ కార్యకర్తల యోగక్షేమాలను తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో మరింత మెరుగైన పనితీరుకు సలహాలను అడిగార్చు.వార్డులో ఒకరోజు..పర్యటన, ప్రజల పట్ల తన జవాబుదారీతనానికి నిదర్శనంగా చెప్పారు. వారంలో నాలుగురోజులపాటు నాలుగు వార్డుల్లో రోజంతా ఇదే తీరుగా ప్రజాసమస్యలపై సమీక్షిస్తూ, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని స్పష్టంచేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, కన్నె నరేష్, నల్లగొర్ల రవిచంద్ర, బండ్లమూడి నాని, రావూరి నరేష్, రావి మణి, రావి కిరణ్ పాల్గొన్నారు.

డ్రెయినేజీ వ్యవస్థ మెరుగుకు చర్యలు

ఎమ్మెల్యే శివకుమార్



సంక్షేమ పథకాల అభివృద్ధి గురించి లబ్ధిదారులకు వివరిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలిటౌన్ : డ్రెయినేజీ వ్యవస్థను మెరుగు పరిచేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. రూరల్ మండలం కొలకలూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం ఏడో రోజు నిర్వహించారు. సచివాలయ సిబ్బంది, అధికారులు, వలంటీర్లతో కలిసి ఎమ్మెల్యే శివకుమార్ ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వల్లూరువారి చెరువు సెంటర్‌లో ఉన్న కృష్ణుడి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేశారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు ఎమ్మెల్యేకు రాఖీలు కట్టారు. రోడ్లు వేయాలని ప్రజలు కోరగా, పరిశీలించి చర్యలు చేపడతామన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ గ్రామంలో రైతులకు మేలు చేయాలనే లక్ష్యంతో సొసైటీ ద్వారా రూ. 18 కోట్ల మేర రుణాలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో బీసీలకు ఉన్నత పదవులు, రాజ్యాధికారం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతోందన్నారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో 92 శాతం, పట్టణ ప్రాంతాల్లో 83 శాతం మందికి సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందజేసినట్లు తెలిపారు. ఆర్థిక అసమానతలు తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని, పేదలను ఆదుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, ఎంపీటీసీలు ఫణికుమార్, నాగదేవిక, సొసైటీ చైర్మన్ గంపల పెద్దబ్బాయి, పీసీఎంఎస్ డైరెక్టర్ బాలగురవమ్మ, పార్టీ నాయకులు టి.యలమందరావు, దాది వంశీ, ఖాజా కోటేశ్వరరావు, దర్శి చిల్లి, శ్రీను, గంపల జ్యోతి, కె.రోశయ్య, టి.సుబ్బారావు, కొలకలూరి నాగేశ్వరరావు, ఎం.బుల్లియ్య, పి.అనిల్, పి.సురేష్, తులాబంధుల లక్ష్మీకోటేశ్వరరావు, పి.కోటేశ్వరరావు, రావూరి రవిబాబు, షేక్‌జానీ, కార్తికేయ, వీరారెడ్డి, తాడిబోయిన భూషయ్య, కె.ఉమేష్, పి.వెంకటేశ్వరరావు, అమీర్‌బాషా, ఆలినగర్ బాషా, కె.రాజయ్య, షేక్ జిలానీ, ఎలక్ట్రికల్‌ఎఈ వసంతరావు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, సచివాలయ, పంచాయతీ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్స్‌తో ప్రజలకు ఆరోగ్య భరోసా

ఎమ్మెల్యే శివకుమార్




దంతలూరు గ్రామంలో డాక్టర్ వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

దంతలూరు(కొల్లిపర): ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న డాక్టర్ వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ కేంద్రం ద్వారా ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని దంతలూరు గ్రామంలో డాక్టర్ వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్ని కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్‌లో 12 రకాల సేవలు ఉచితంగా అందించడంతో పాటు 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్లినిక్‌లో 65 రకాల మందులతో పాటు 67 రకాల బేసిక్ మెడికల్ ఎక్విప్‌మెంట్ అందుబాటులో ఉంటుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు గ్రామంలోనే వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రతి 2.500 జనాబాకు ఒక వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. దీంతో చిన్న చిన్న జబ్బులకు సుమారు 8 నుంచి 10 కిలో మీటర్ల దూరంలో ఉండే పీహెచ్‌సీకి వెళ్లకుండా గ్రామంలో ఏర్పాటు చేసిన క్లినిక్‌లు ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని తెలిపారు. అనంతరం డాక్టర్ వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ భీమవరపు పద్మావతి, సంజీవరెడ్డి, సర్పంచ్ జ్యోతుల బాగ్యమ్మ , తెనాలి వ్యవసాయమార్కెట్ యార్డు చైర్మన్ అవుతు సీత , నగేష్‌రెడ్డి , మండల వైద్యాధికారిణి డాక్టర్ లక్ష్మిసుధ, డాక్టర్ ప్రియాంక , తహసీల్దారు జి.నాంచారయ్య, పార్టీ మండల అధ్యక్షుడు ఆరిగ చంద్రారెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు కళ్ళం వెంకటప్పారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

తెనాలిఅర్బన్: మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని గురువారం ఉదయం 11.30 గంటలకు నిర్వహించనున్నట్లు కమిషనర్ ఎం.జశ్వంతరావు తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో జరిగే సమావేశానికి చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీమ్ అధ్యక్షత వహిస్తారని చెప్పారు. సమావేశంలో కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, ఎక్స్ ఎఫీషియో సభ్యులు పాల్గొనాలని కోరారు. అలాగే ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశాన్ని కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.

వాసవీకి పిహెచ్‌డీ ప్రదానం



బంగారు పతకంతో వాసవీ

తెనాలిఅర్బన్: గుంటూరు జిల్లా క్రోసూర్‌కు చెందిన వడ్లమూడి వాసవీకి పీహెచ్‌డీ లభించింది. చలం – విశ్వనాథ సత్యనారాయణ నవలల్లోని స్త్రీ పాత్రలు తులనాత్మక పరిశీలన అనే అంశంపై ఆచార్య ఇ మాధవి పర్యవేక్షణలో తెలుగు భాషా విభాగంలో పరిశోధన చేశారు. మంగళవారం జరిగిన నాగార్జున యూనివర్సిటీ స్నాతకోత్సవంలో బంగారు పతకంతో పాటు డాక్టరేట్‌ను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అందుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఏఎస్ఎన్ ఫార్మశీ కాలేజీ విద్యార్థులకు చాంపియన్‌షిప్ ట్రోఫీ



ట్రోఫీ సాధించిన విద్యార్థులతో డాక్టర్ వెంకటరమణ, అధ్యాపకులు

తెనాలి: ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్, రాష్ట్ర శాఖ, చేబ్రోలు హనుమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్సెస్, గుంటూరు సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా ఈనెల 27–29 తేదీల్లో జరిపిన క్రీడా, సాంస్కృతిక ప్రదర్శనల్లో స్థానిక ఏఎస్ఎన్ ఫార్మశీ కాలేజి విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ కె.వెంకటరమణ బుధవారం ఒక ప్రకటనలో వివరాలను తెలియజేశారు. 16 కాలేజీలు పాల్గొన్న ఈవెంట్‌లో డ్యూయెట్ సాంగ్‌లో పి.షాలెంరాజు, షేక్ జువేరియా, డాన్స్ సింక్ విభాగంలో వై.మౌనిక, వి.తేజస్విలు ప్రథమ బహుమతులను గెలుపొందారు. జాతీయాలు, సామెతలు, విమెన్ టేబుల్ టెన్నిస్, డంబ్ చరాడ్స్ విభాగాల్లో ద్వితీయ బహుమతులను గెలిచారు. అత్యధిక పాయింట్లు పొంది ఈవెంట్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీ, రూ.10 వేల నగదు బహుమతిని ఏఎస్ఎన్ ఫార్మశీ విద్యార్థులు కైవసం చేసుకున్నట్టు తెలియజేశారు.

జెడ్పీ స్కూల్‌లో వృక్షాబంధన్



తెనాలిఅర్బన్: జేఎంజే సాంఘీక సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మండల గ్రామమైన అంగలకుదురులోని జిల్లా పరిషత్ పాఠశాలలో వృక్షాబంధన్ నిర్వహించారు. ఆవరణలో మొక్కలు నాటడంతో పాటు అక్కడ ఉన్న చెట్లకు ఫ్లకార్డులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వాకా లక్ష్మణ్ నందన్, టీచర్ ప్రియాంక, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

తెనాలిఅర్బన్: సమస్యల పరిష్కారం కోసం ప్రజలు పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని సీపీఎం తెనాలి కార్యదర్శి కె బాబుప్రసాద్ పేర్కొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో సమర భేరి ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం చంద్రబాబు నాయుడు కాలనీ ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు షేక్ హుస్సేన్‌వలి, భవన్నారాయణ, మహిళా సంఘ నాయకులు ఎన్‌రాజ్యలక్ష్మి,షేక్ ఆషా,పి చంద్రకళ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌పై ఫిర్యాదు



స్టాంప్స్ డిపార్ట్ మెంటు ఐజీకి వినతి పత్రం అందజేస్తున్న దస్తావేజు లేఖర్లు

కొల్లిపర: సబ్ రిజిస్ట్రారు కార్యాలయాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌లో భాగంగా ప్రవేశపెట్టిన కార్డ్ ప్రైమ్ 2 సాఫ్ట్ వేర్‌లో అనేక లోపాలు ఉన్నాయని, రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్ మాత్రమే చేయాలనే నిబంధనకు రాష్ట్ర ప్రభుత్వం స్వస్తి పలికి గతంలో లాగానే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలోని రిజిస్ట్రేషన్ జరిగే విధంగా సహకరించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖర్లు సంక్షేమ సంఘం అధ్యక్షుడు యర్రు కోటేశ్వరరావు కోరారు. బుధవారం స్థానిక సబ్ రిజిస్ట్రారు కార్యాలయం వద్ద కొల్లిపర మండల దస్తావేజు లేఖర్లు రాష్ట్ర ప్రభుత్వం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విధానాన్ని విరమించుకోవాలని రిజిస్ట్రేషన్, స్టాంప్స్ డిపార్ట్ మెంటు ఐజీ కోరుతూ వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంప్యూటర్ గురించి అవగాహన లేని పల్లె గ్రామాల్లో నివించే వారు వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్‌లో చేయాలంటే తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ఆన్‌లైన్ విధానంలో ఆస్తుల యొక్క ఒరిజనల్ దస్తావేజు లేకుండా కేవలం జిరాక్స్ కాపీతో సమానమైన ప్రింటు కాపీలను తీసుకోవడం ఎంత వరకు కరెక్టు అని ప్రశ్నించారు. ఈ విధానం వల్ల ఒరిజనల్ డాక్యుమెంటు లేకపోడంతో దస్తావేజులు కేవలం పీడీఎఫ్ ఇవ్వడం వల్ల వీటిని ప్రింట్ తీసుకుని అప్పు తీసుకోవాలి అన్నా వీటిని పెట్టుకుని ఎవరు అప్పు ఇస్తారు తెలపాలని కోరారు. దస్తావేజు లేఖర్లు కొత్త విధానాన్ని వ్యతిరేకించడం లేదు కాని ఇన్ని అవరోధములు ఉన్నవి కాబట్టి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషను తప్పనిసరి చేయాలి అనే విధానానికి మాత్రమే వ్యతిరేకం మాత్రమే అన్నారు. రైతులకు ఇష్టమైన విధంగా సబ్ రిజిస్ట్రారు కార్యాలయాలలో గతంలో చేసిన విధంగా రిజిస్ట్రేషనులు కూడా జరిగేలా సర్వీసులు కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. బలవంతంగా కేవలం ఆన్‌లైన్ సర్వీసు మాత్రమే చేయాలని ప్రభుత్వం ఆదేశించడం జరిగితే అక్రమ రిజిస్ట్రేషన్లు చేయుటకు నేరుగా ప్రభుత్వం ప్రోత్సహించటమే అవుతుందని హెచ్చరించారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్‌కు ఆన్‌లైన్ విధానం వద్దు అంటు వినత పత్రం అందజేశారు. కార్యక్రమంలో సెక్రటరీ బొందలపాటి గంగాధరరావు, దస్తావేజు లేఖర్లు ఉయ్యూరు మాధవ రెడ్డి , ఆళ్ల సాంబిరెడ్డి, వి.రమణశర్మ, దాడి సుజారావు, వై.దాసు, మోహన్, సుబాని తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌యూలో తెలుగు భాషా దినోత్సవం




విద్యార్థినికి బహుమతిని అందజేస్తున్న గోళ్ల నారాయణరావు, వెంకటేశ్వర కుమార్ తదితరులు

తాడేపల్లిరూరల్: ఎంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ విశ్వవిద్యాలయంలో తెలుగు భాషా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు భాషా పరిరక్షణ సమితి సంచాలకులు గోళ్ల నారాయణరావు విచ్చేసి, తెలుగు భాషోద్యమ నేత గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్ట్స్ విభాగాధిపతి డాక్టర్ వెంకటేశ్వర కుమార్ మాట్లాడుతూ నిత్య దైనందిన వ్యవహారంలో సామాన్యుడు వాడే భాషనే కావ్యాలలో కూడా వాడాలని సంకల్పించి, దానిని ఒక ఉద్యమంలా నడిపిన వ్యక్తి తెలుగు భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి అని కొనియాడారు. భాషను బతికితే సంస్కృతి బతుకుతుందన్నారు. ఆచార్య పూడిపాటి ఉమానాథ శర్మ మాట్లాడుతూ మనం ఎలాగైతే ఇళ్లు, పొలాలు, వంటలను వారసత్వంగా పిల్లలకు ఇస్తున్నమో సంస్కృతిని, భాషను కూడా అదే విధంగా భవిష్యత్ తరాలకు అందించాలని అన్నారు. పోటీ ప్రపంచంలో పడి అమ్మబాషను మరచిపోకూడదన్నారు. ఈ సందర్భంగా తెలుగు భాష సాహిత్యాలపైన వ్యాసరచనలతో పాటు బహుశైచ్చిన ప్రశ్నలతో పోటీలు నిర్వహించారు. అత్యంత ప్రతిభ కనబరిచిన బీటెక్ విద్యార్థులకు ప్రథమ బహుమతిగా రెండు వేల రూపాయలు, ద్వితీయ బహుమతిగా వెయ్యి రూపాయలు నగదు అందించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎస్.వెంకట్‌రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంహెచ్‌ఎస్‌డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు, డెప్యూటీ విభాగాధిపతి డాక్టర్ కె.అనిల్ కుమార్, డాక్టర్ సాయి కుమార్ పాల్గొన్నారు.

డాక్టర్ సుబ్బారావు సేవలు ఆదర్శనీయం

గుంటూరు మెడికల్ : జిల్లా లెప్రసీ అధికారిగా డాక్టర్ బి.సుబ్బారావు సేవలు ఆదర్శనీయమని డీఎంహెచ్‌వో డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు తెలిపారు. డాక్టర్ బి.సుబ్బారావు పదవీ విరమణ సభను బుధవారం డీఎంహెచ్‌వో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన సేవల్ని కొనియాడారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ సుబ్బారావు దంపతులను దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డీపీఎంవో డాక్టర్ సీహెచ్.రత్న మన్మోహన్, వైద్య అధికారి డాక్టర్ లక్ష్మా నాయక్, జిల్లా మలేరియా అధికారి సుబ్బరాయనన్, ఇతర వైద్యాధికారులు, డీపీఎంవోలు, ఏపీఎంవోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కేఎల్‌యూలో ఓనం వేడుకలు



ఓణం సంప్రదాయి దుస్తుల్లో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థినులు

తాడేపల్లిరూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ విశ్వవిద్యాలయంలో ఓణం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొ వైస్ చాన్సలర్ డాక్టర్ కె.ఆర్.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోని కేరళలో జరుపుకునే అతిపెద్ద పండుగ ఓణం అని అన్నారు. ఈ పండుగ కేరళ యొక్క ఆచార వ్యవహారాలతో పాటు వారి సంప్రదాయానికి అద్దం పడుతుందన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్. వెంకట్‌రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్. హనుమంతరావు, డీన్ సలహాదారు డాక్టర్ హబీబుల్లా ఖాన్, అసోసియేట్ డీన్, కేఎల్ ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ కన్వీనర్ రూతు రమ్య, డాక్టర్ సోని, సీఎస్ఈ రెగ్యులర్ విభాగాధిపతి డాక్టర్ టి.పవన్‌కుమార్, సీఎస్ఈ హానర్స్ విభాగాధిపతి డాక్టర్ సెథిల్ మురుగన్, డెప్యూటీ విభాగాధిపతి డాక్టర్ శాంతిశ్రీ పాల్గొన్నారు.

పవర్‌లిఫ్టర్ సాధియాకు సన్మానం



పవర్‌లిఫ్టర్ సాధియాను సత్కరిస్తున్న నూతక్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు

తాడేపల్లిరూరల్: మంగళగిరి రూరల్ నూతక్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ షేక్ సాధియా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ అధ్యక్షుడు బి.రాజీవ్ రత్నం మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో మంగళగిరి నియోజకవర్గంలో ఉన్న జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్ పాఠశాలలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులందరూ వ్యాయామ విద్య, జాబ్ చార్ట్, యోగా, ఆరోగ్యం మొదలైన అంశాలపై చర్చించామని తెలిపారు. ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ షేక్ సాధియాను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ఇన్‌ఛార్జి కె.రజనీ నాయక్, ఎస్.రవి, బి.రమేష్‌బాబు, ఎం.రవి, డి.భాస్కరరావు, బాల త్రిపుర సుందరి, మంజులత, రాధిక, పద్మ, సాంబశివరావు పాల్గొన్నారు.

కనకపుట్లమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డు ప్రమాణస్వీకారం



కనకపుట్లమ్మ అమ్మవారి ఎదుట ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన ట్రస్ట్ బోర్డు సభ్యులు

తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండల పరిధిలోని పెదకొండూరు కనకపుట్లమ్మ తల్లి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు బుధవారం ప్రమాణ స్వీకారం చేవారు. దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ పి.సిహెచ్.శ్రీనివాసులు సభ్యులతో ప్రమాణం చేయించారు. నూతన కమిటీ చైర్మన్‌గా మొలబంటి శ్రీరామమూర్తి, సభ్యులుగా పిరాట్ల పరశురామారావు, బెల్లంకొండ శ్రీనివాసరావు, నిస్సంకర గోపి, పట్టేల అన్నపూర్ణ, కొండూరు విజయ్‌కుమారి, కాకాని నాగ తిరుపతమ్మ ప్రమాణం చేశారు. అనంతరం ఆలయ అర్చకులు లక్ష్మీపంత్ వేదమంత్రాల నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ బాజీ, ఆలయ కార్యనిర్వహణాధికారి అనపాల శ్రీనివాసరావు, సర్పంచి మదర సౌజన్య, వైఎస్సార్ సీపీ నాయకులు బర్మా అర్జునరావు, శృంగారపాటి రత్నం, కొండూరు సుమన్, కొరిటాల సురేష్, గమిడిసాయి, ఏమినేని ధనుంజయ, ఉప్పాల సుబ్బారావు, కొండూరు సుబ్బారావు, కాకాని సాంబశివరావు, కమ్మెర శ్రీనివాసరావు, ఆళ్ల హనుమంతరావు పాల్గొన్నారు.

లైంగిక దాడుల్ని ధైర్యంగా ఎదుర్కోవాలి

గుంటూరు లీగల్: బాలబాలికలు తమపై జరుగుతున్న లైంగిక దాడుల్ని ధైర్యం ఎదుర్కోవాలని, దురాగతాల్ని వెంటనే స్థానిక ఎంఈవో లేదా వారి పాఠశాల ఉపాధ్యాయులకు తెలియజేయాలని గుంటూరు వెస్ట్ ఎంఈవో జ్యోతి కిరణ్ సూచించారు. హైకోర్టు ఆదేశాల మేరకు డీఎల్‌ఎస్‌ఏ ఆధ్వర్యంలో స్తంభాలగరువులోని చేబ్రోలు మహాలక్ష్మి, పుల్లయ్య మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూలులో బుధవారం విద్యార్థులకు బాలల చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంఈవో జ్యోతి కిరణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లిపెద్ది శ్రీనివాసరావు సభకు అధ్యక్షత వహించారు. ఎంఈవో జ్యోతికిరణ్ మాట్లాడుతూ బాలలు ఆత్మవిశ్వాసంతో జీవిస్తూ, ఆత్మరక్షణ చేసుకోవాలని సూచించారు. బచపన్ బచావో కో–ఆర్డినేటర్ తిరుపతిరావు మాట్లాడుతూ ఎవరైనా తప్పుగా ప్రవర్తిస్తున్నారని అర్థం చేసుకున్న వెంటనే అరవడం లేదా చుట్టుపక్కల వారికి చెప్పాలని సూచించారు. ఏఎస్ఐ బేబీ రాణి మాట్లాడుతూ పిల్లలు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. డీఎల్ఎస్ఏ ప్యానల్ అడ్వకేట్ అనిల్ కుమార్ పిల్లలకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లీగల్ కమ్ ప్రొహిబిషన్ అధికారి వాసంతి, పఠాన్ మొహిద్దీన్ ఖాన్, పారా లీగల్ వలంటీర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రవీంద్ర నగర్‌లోని పీఎంసీ ఉన్నత పాఠశాలలో..

రవీంద్ర నగర్‌లోని పీఎంసీ ఉన్నత పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే మంచి లక్షణాలు అలవర్చుకుని, ఉత్తమ పౌరులుగా ఎదగాలని డీఎల్ఎస్ఏ ప్యానల్ అడ్వకేట్ అనిల్ కుమార్ సూచించారు. కార్యక్రమంలో పీఎల్‌వో వాసంతి పాల్గొన్నారు.